# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 165 | వరంగల్ | బుధవారం, 18 మార్చి 2026 | పేజీలు : 02





# పారదర్శకంగా పని చేయాలి

## ▪ అధికారులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు

**జనగామ, పాలకుర్తి వాణి :** రెవెన్యూకు సంబంధించిన ఏ అంశాలు పెండింగ్‌లో పెట్టకూడదని, నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పనులు పూర్తి అయితేనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం భూ భారతి, ఇసుక తరలింపు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, సెన్సస్ తదితర అంశాలపై కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతికి సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ల వారీగా లక్ష్యాలను కలెక్టర్ నిర్దేశించారు. ఇసుక తరలింపు గురించి మాట్లాడుతూ అక్రమ ఇసుక, మొరం, గ్రావెల్ అక్రమ రవాణా కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి... స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను, అలాగే జనాభా లెక్కల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, మొత్తం అన్నీ అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్లు తమ అధికారాలు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



## సిలిండర్ల సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు

**జనగామ, పాలకుర్తి వాణి:** కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, ఇతర సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరా, నిల్వలపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లాస్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ (డీఎల్‌ఈఎస్‌ఎంసీ) సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. టోల్ ఫ్రీ నంబర్ అమలు, ప్రస్తుత గ్యాస్ సరఫరా, నిల్వల పరిస్థితిపై క్షుణ్ణంగా ఆయా శాఖల సంబంధిత అధికారుల ద్వారా ఆరా తీశారు. మొత్తం (12) గ్యాస్ ఏజెన్సీల పరిధిలో డిమాండ్ కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో ఉన్నాయని, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మహిళా సంఘాలు ముఖ్య పాత్ర వహించాలి

జనగామ, పాలకుర్తి వాణి: మహిళా సంఘాలు వ్యవసాయ రంగంలో ముఖ్య పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మార్క్ ఫెడ్ ప్రతినిధులు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో మంగళవారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొక్కజొన్న సాగు, కొనుగోళ్లు విస్తృతమైనందున వాటికి సంబంధించిన కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, ఏడిఏలు, అడిషనల్ పీడీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**పనుల పరిశీలించిన కలెక్టర్**

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పెంబర్తి లో నిర్మాణం ఉన్న జిల్లా సమైక్య భవనాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకొని... మిగతా పనులను కూడా వేగవంతం గా పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డి ఆర్ డి ఓ వసంత, PR ఈ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, ప్రజలకు హామీ ఇచ్చినటువంటి పెన్షన్ల పెంపు, రైతు భరోసా కింద కౌలు రైతులకు 15000, వ్యవసాయ కూలీలకు 12000 వరి పంటకు 500 బోనస్ ఇస్తామని, యువ వికాసం కింద యువకులకు 5లక్షల వరకు విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంలో విఫలమైందని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ధర్నాలు రాస్తారోకోలు ఉంటాయని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, మాజీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఐర్నేని రామారావు, మండల ప్రధాన కార్యదర్శి పూజారి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు గోనె అమరేందర్, సీనియర్ నాయకులు దేవసాని కృపాకర్, శ్రీనివాస్, నునావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాటోత్ హుస్సేన్ నాయక్ కు పితృ వియోగం





**మహబూబాబాద్, పాలకుర్తి వాణి :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చా నాయక్ (95) మరణించగా వారి పార్థీవ దేహాన్ని సందర్శించి పలువురు ప్రముఖులు, మేధావులు పూలమాల వేసి నివాళులర్పించారు. బంజారా బంధుమిత్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, భానోత్ వెంకన్న, బాదావత్ బాలాజీ, రామన్న, జాటోత్ కిషన్ నాయక్, రాష్ట్ర ట్రైబల్ జర్నలిస్టు యూనియన్ జాయింట్ సెక్రెటరీ, లావుడియా పల్లవి రాజు నాయక్, పోరిక రమేష్ నాయక్ ప్రొఫెసర్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ మూడు రమేష్, సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రావణ్ కుమార్ లు నివాళులు అర్పించారు. జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ వెంకన్న, బాలాజీ, రామన్న, రమేష్, శ్రవణ్ కుమార్, రామ్ కుమార్ మొదలైన వారు అంత్యక్రియలలో పాలు పంచుకున్నారు.

# దుబ్బతండ గ్రామ అభివృద్దే లక్ష్యం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పాలకుర్తి మండల కేంద్రం పెద్దతండా{బి} గ్రామ పంచాయతీ పరిధి దుబ్బతండ గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ లకావత్ తిరుపతితో కలిసి పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాల్గొని కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసి సి.సి{రోడ్డు} పనులను ప్రారంభం చేశారు. గ్రామం అభివృద్ధి ధ్యేయంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం ద్వారా లభిస్తున్న అవకాశాలను గ్రామానికి చేర్చడమే మా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లకావత్ రవి, స్థానిక కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కాంటెస్ట్ అభ్యర్థి బానోత్ అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు బాధవత్ మాణిక్ రావు, లకావత్ సాలియాకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ హాతిరం, ధరవత్ చంద్రు,టిపిసిసి పాలకుర్తి అసెంబ్లీ పెద్ద తండా{బి} గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోత్ నవీన్, యువజన నాయకులు లకావత్ వెంకన్న,ధరావత్ జైహిన్,లకావత్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్ల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం జడ్పీహెచ్ఎస్ బొమ్మెర పాఠశాల బాలికలకు పునర్వినియోగ శానిటరీ ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు నూర్జహాన్ , లావణ్య కుమారి మాట్లాడుతూ బాలికలకు మాసిక పరిశుభ్రత నిర్వహణ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం కొరకు ప్యాడ్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్ వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.



# పీడిఎస్ బియ్యం పట్టివేత

**జనగామ, పాలకుర్తి వాణి :** టాస్క్ ఫోర్స్ పోలీసులు పెద్దఎత్తున పిడిఫ్ బియ్యాన్ని పట్టుకున్నారు. రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారులు ప్రభాకర్, లక్ష్మా రెడ్డి, జనగామ డీటీసీఎస్ లచ్చు నాయక్ బచ్చన్నపేట శల్వాపూర్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. నిందితులపై 6 ఏ కేసు నమోదు చేశారని లచ్చు నాయక్ తెలిపారు. ప్రధాన నిందితుడు గుగులోతు గోపి, నివాసం ఒట్టిపల్లి, మహాదేవపూర్ మండలం, సిద్ధిపేట జిల్లా. అలాగే గుగులోతు రాందాస్ తండ్రి మంగయ్య అదే నివాసం. వారు వారుసల్వాపూర్ గ్రామములో ఒగ్గు భిక్షపతి వ్యవసాయ క్షేత్రంలో దంపు చేసి నిజామాబాద్ జిల్లాకు తరలించే ఏర్పాట్లు చేయుచున్నారు. నమ్మకమైన సమాచారముతో బచ్చన్నపేట పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేసి పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నరు. నిర్ధారణ చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి బియ్యం శాంపిల్స్ సేకరించి జిల్లా పౌరసపర అధికారి జనగామకి బియ్యం భద్రత నిమిత్తము అధికారుల ఆదేశము మేరకు అప్పగించారు. దేవి ఆగ్రో ఇండస్ట్రీస్ చంపాహిల్ లో భద్రపరచారు.

# బీజేపీ జోనల్ ఎస్టీ మోర్చా
# అధ్యక్షుడిగా హుస్సేన్ నాయక్



**హనుమకొండ, పాలకుర్తి వాణి:** భారతీయ జనతా పార్టీ గోపాలపురం జోనల్ ఎస్టి మోర్చా అధ్యక్షుడిగా హనుమకొండ 56వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీకి చెందిన గుగులోత్ హుస్సేన్ నాయక్ నియమితులయ్యారు. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ ఆదేశం మేరకు బిజెపి గోపాలపురం జోనల్ అధ్యక్షుడు బండి హరీష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పప్పుల రమేష్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యాలయ కార్యదర్శి అలుగునూరి కృష్ణంరాజు, బిజెపి గోపాల్పూర్ జోనల్ కార్యదర్శి బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, జోనల్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బత్తుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సతీష్, జిల్లా నాయకులు ఆరే రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341